
Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేల్చుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 342 | హైదరాబాద్ | మంగళవారం | 27 -08 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






- త్వరలోనే మరో 35వేల ఉద్యోగాల భర్తీ
- విద్యార్థుల వల్లనే తెలంగాణ పోరాటం
- నిరుద్యోగులకు అండగా ప్రభుత్వం త్వరలోనే యూనివర్సిటీల్లో విసిల నియామకం
- తెలంగాణ అభివృద్ధే మా లక్ష్యం అన్న సిఎం
- సివిల్స్ అభ్యర్థులకు లక్ష సాయం కింద చెక్కుల పంపిణీ
- సచివాయంలో జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్ వెల్లడి

# నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 26:** నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డదే నిరుద్యోగుల సమస్యపై అని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే రాష్ట్ర సాధన సాధ్యమైందని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 90 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశా మని, మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నామని ఆయన ప్రకటించారు. సరైన సమయం లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రూప్-1, 2, 3 కావచ్చు..ఇతర ఉద్యోగాలు కావచ్చు.. ఖాళీలను బర్తీ చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఇక విద్యార్థులు, కంపెనీల మధ్య గ్యాప్ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు తాము నియామకాలు చేపడితే వాయిదా వేయాలని అంటున్నారని విపక్ష బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. వాళ్ల ఉద్యోగాలు పోయాకే నిరుద్యో గులు గుర్తుకొచ్చారని ఎద్దేవా చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూశారని మండిపడ్డారు. 90 రోజుల్లో 30 వేల మందికి నియామక పత్రాలు అందించామని ప్రస్తావించారు.

వివరాలు 2లో

# అద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు


- సుసంపన్నమైన లద్దాఖ్ నిర్మాణమే లక్ష్యం
- ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 26 :**కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి ప్రధాని మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతంలో కొత్తగా ఐదు జిల్లాలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. ఎక్స్ వేదికగా ప్రకటించారు. దీనికి సంబంధించిన కార్యచరణ త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.అమిత్ షా.. 'సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన లద్దాఖ్‌ను నిర్మించేందుకు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. షామ్, నుబ్రా, జన్‌స్కర్, ద్రాస్, చాంగ్‌థాంగ్ అనే ఐదు జిల్లాలను త్వరలో ఏర్పాటు చేయనున్నాం. దీని ద్వారా పాలన మరింత పటిష్టం అవుతుంది. ఇకపై ప్రతి ఇంటికీ ప్రభుత్వ

వివరాలు 2లో

# అసెంబ్లీ స్పీకర్ సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 26:** తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ సోషల్ మీడియా అకౌంట్ ను హ్యాక్ చేశారు కొంత మంది జాదూగాళ్ళు.. ఆయన ట్విట్టర్ అకౌంట్‌ను హ్యాక్ చేసి అసభ్య కరమైన వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ విషయాన్ని స్వయంగా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. ఈరోజు ఉదయం నా వ్యక్తిగత అకౌంట్ ట్విట్టర్ కొంత సమయం హ్యాకింగ్ అయిందని పేర్కొన్నారు. మా టెక్నికల్ టీం ఈ విషయాన్ని గమనించి వెంటనే తగిన చర్యలు తీసుకుని తిరిగి సెట్ చేశారని వెల్లడించారు. నా X హ్యాకింగ్ అయిన సమయంలో నా అకౌంట్ లో వచ్చిన వీడియోలు పోస్ట్ లకు నాకు సంబంధం లేదని తెలియజేస్తున్నాను అంటూ చెప్పారు.



# కవిత బెయిల్‌పై నేడు సుప్రీంలో విచారణ

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 26 :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళ వారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టు అయిన కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉంటున్న సంగతి తెలిసిందే. ఆమె ఇటీవలే తీవ్ర అస్వ స్థతకు గురికాగాఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. అనంతరం తిరిగి జైలుకు తీసుకొచ్చారు. ఎమ్మెల్సీ కవిత మార్చి 15వ తేదీ నుంచి తీహార్ జైల్లో ఉంటున్నారు. కవిత తరఫున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు. దీంతో ఈసారి కవితకు బెయిల్ తప్పకుండా వస్తుందనే నమ్మకంతో బీఆర్ఎస్ నాయకత్వం ఉంది..

# కాంగ్రెస్ అంటేనే మొండిచేయి చూపడం

రుణమాఫీపై మరోమారు కెటిఆర్ విమర్శలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 26:** రైతు రుణమాఫీ అంశంలో బీఆర్ఎస్ నేతల ఆరోపణలు ఆగడం లేదు. పూర్తి రుణ మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్తున్నారు. కానీ రుణమాఫీ ఓ బోగస్ అంటూ ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఇప్పటికే ఈ పథకంపై అనేక విమర్శలు చేశారు. ఇంకా రైతులకు పూర్తిగా మాఫీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుల

వివరాలు 2లో

# చెరువుల ఆక్రమణలను వదిలేది లేదు

తెలంగాణ వ్యాప్తంగా గుర్తించి చర్యలు
ఆధారాలతో ఎవ్వరైనా ఫిర్యాదు చేయొచ్చు
హైడ్రా చర్యలను సమర్థించిన మంత్రి పొన్నం




# కోల్‌కతా వైద్యురాలి హత్యాచారం

- పాలీగ్రాఫ్ పరీక్షల్లో భిన్న కథనాలు
- తాను వెళ్లేవరకు మరణించిన స్థితిలో డాక్టర్
- నిందితుడు సంజయ్‌రాయ్ వెల్లడించినట్లు కథనాలు




# బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

- రానున్న రోజుల్లో భారీ వర్షాలకు ఛాన్స్

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 26 :** ఈ నెల 29 నాటికి తూర్పు మధ్య, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పాడే అవకాశం ఉందని.. ఏపీ, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. 27న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. 28న ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో వానలు కురుస్తాయని పేర్కొంది. ఈ నెల 29, 30 తేదీల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.



## సిఎం రిలీఫ్ ఫండ్ దుర్వినియోగం

**- 17 ఆస్పత్రులపై సీఐడీ కేసులు నమోదు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్26:** సీఎంఆర్ఎఫ్ స్కాంలో 17 ఆస్పత్రులపై సీఐడీ కేసులు నమోదు చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, కరీంనగర్, మహబూబ్‌బాద్‌లో ఉన్న హాస్పటల్స్‌పై కేసులు నమోదు అయ్యాయి. ఈ ఆస్పత్రులు ఫేక్ బిల్లులు పెట్టి ÷-లకైమ్ చేసుకున్నట్లు విచారణలో బయట పడింది. వెరిఫికేషన్‌లో హాస్పిటళ్ల బాగోతం బట్టబయలైంది. గతంలో ఇదే స్కాంలో నలుగురిని సీపీఎస్ పోలీసులు అరెస్ట్ చేసి విషయం తెలిసిందే. రెండు హాస్పిటల్స్ నుంచి 6 లక్షల ఫేక్ బిల్లులను ఆస్పత్రుల నిర్వాహకులు ÷-లకైమ్ చేసుకున్నారు. వీరిపై ఫోర్జరీతో పాటు చీటింగ్ కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ కుంభోణం తీవ్ర సంచలనం రేపుతోంది. రోగులకు ట్రీట్మెంట్ అందింకుండానే నకిలీ బిల్లులతో సీఎంఆర్ఎఫ్ నిధులను డ్రా చేసుకున్న పలు ఆస్పత్రులు బాగోతాన్ని సీఐడీ గుర్తించింది. రోగులు లేకుండా, వైద్యం చేయకుండా.. కేవలం కాగితాల్లోనే పెద్ద జబ్బులున్నట్లు పేర్కొంటూ తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో సీఎంఆర్ఎఫ్ నిధులను డ్రా చేస్తున్నారంటూ గత ఏడాది రెవెన్యూ శాఖ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ స్కాం బయటపడింది. ఈ స్కామ్‌లో ఆసుపత్రుల సిబ్బంది, లోకల్ లీడర్లు, అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వం హయాంలో జరిగిన కుంభకోణం వెలుగులోకి రావడంతో.. సీఎం రేవంత్ రెడ్డి సీఐడీ విచారణకు ఆదేశించారు. మొత్తం 17 ఆస్పత్రులపై సీఐడీ కేసులు నమోదు చేసింది.

## మల్లన్న ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు


**తెలంగాణ వీణ/చేర్యాల,ఆగస్ట్26:** కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పట్నం వేసి పూజలు నిర్వహించారు. ఆలయ ఒగ్గుపూజరులు శ్రీ కృష్ణుడు, రుక్మిణి, గొల్లభామల వేషధారణలతో ఆలయ సంప్ర దాయం మేరకు ఉట్టి కొట్టడంతో పాటు భక్తులకు మల్లన్న చరిత్రను ఆటపాటలతో వినిపించారు. అనంతర ఆలయ ప్రాంగణంలో ఒగ్గుపూజారులు మొదటగా బియ్యంతో చిన్నపట్నంతో పాటు పంచరంగులతో పెద్దపెట్నం వేసి, బోనం సమర్పించి, మల్లన్న స్వామి వారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. కలాణోత్సవం తర్వాత ఆలయ అర్చకులు స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో పట్నం దాటిన అనంతరం ఆలయ అధికారులు, ఒగ్గుపూజారులు, భక్తులు పట్నం దాటి మల్లన్నను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బాలాజీ, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, మల్లన్న ఆలయ ప్రధానర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్ శ్రీరాములు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సిద్ధయ్య తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ ఉత్తమ సేఫ్టీ డ్రైవర్ ఇన్స్పెక్టర్ అవార్డు అందుకున్న మడిగల రవికుమార్




**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉత్తమ డ్రైవర్ ఇన్స్ట్రక్టర్ అవార్డులను తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపో డ్రైవర్ ఇన్స్ట్రక్టర్ మాడిగెల రవికుమార్ కు హైదరాబాదులో అందజేశారు. రాష్ట్ర ఆర్టీసీలో ప్రతి సంవత్సరం ఏలాంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లకు సూచనలు చేస్తూ, ప్రమాదాలను నివారించేందుకు ఇన్స్ట్రక్టర్లు డ్రైవర్లకు సూచనలు ఇస్తుంటారు. ఏలాంటి ప్రమాదం జరగకుండా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇన్స్ట్రక్టర్ల లకు ప్రగతి చక్ర అవార్డును నాగర్ కర్నూల్ డిపోకు చెందిన ఇన్స్ట్రక్టర్ రవికుమార్ తో పాటు మరో ఇద్దరికి ఈ అవార్డును అందజేస్తాము అని రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్ తెలిపారు.

## నేడు డయల్ యువర్ డిపో మేనేజర్



**తెలంగాణ వీణ/పరకాల, ఆగస్టు 26 :** పరకాల డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేయునది ఏమనగా నేడు (మంగళవారం) మ.03.00 గం. ల నుండి 04.00 గం. ల వరకు “డయల్ యువర్ డిపో మేనేజర్” కార్యక్రమము నిర్వహించబడునని, కావున ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు సెల్: 7382926174 కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధి తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు అందచేసి సహకరించగలరని పరకాల డిపో మేనేజర్ రవి చందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# బోయిన్‌పల్లి పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**- రూ.8.5 కోట్ల విలువైన 8.5 కిలోల ఎఫిటమైన్ డ్రగ్స్**

**- రాజేంద్ర నగర్‌లో నైజీరియా మహిళ వద్ద డ్రగ్స్ పట్టివేత**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్26:** నగరంలోని బోయిన్‌పల్లి పరిధిలో పోలీసులు భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. రూ. 8.5 కోట్ల విలువైన 8.5 కిలోల ఎఫిటమైన్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కారు, 3 సెల్‌ఫోన్‌ల్లు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం రాత్రి ముగ్గురు వ్యక్తులు జిన్నారం నుంచి ఎఫిటమైన్ డ్రగ్స్‌ను తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వాటిని బోయిన్‌పల్లి మీదుగా సికింద్రాబాద్ ప్యారడైజ్ వద్ద డెలివరీ చేసేందుకు కారులో వెళ్తున్నట్లు హెచ్‌న్యూ(హైదరాబాద్ నార్కోటిక్స్ వింగ్) పోలీసులు గుర్తించారు. బోయినపల్లి పోలీసుల సాయంతో డెయిరీ ఫామ్ రోడ్డు వద్ద నిందితుల వాహనాన్ని అడ్డగించారు. కారు డ్రైవర్ వినోద్, నాగరాజు, శ్రీశైలంను అదుపులోకి తీసుకున్నారు. కారు డిక్కీలో ఉంచిన ఎఫిటమైన్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు రాజేంద్రనగర్ పోలీసులు డ్రగ్స్ సీజ్ చేశారు. 50 గ్రాముల ఎండీఎంఏ, 25 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటిని బెంగళూరు నుంచి తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో నైజీరియాకు చెందిన మహిళను అరెస్టు చేశారు. మరో నలుగురు పరారీలో ఉన్నారు. దంపతులతో పాటు మరో ముగ్గురు కలిసి డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు సమాచారం.బోయిన్‌పల్లి వద్ద వాహన తనిఖీల్లో ఎఫిటమైన్ డ్రగ్స్ పట్టుబడిందని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ముగ్గురు నిందితుల నుంచి 8.5 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. దీనివెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సివిల్స్ మెయిన్స్ అభ్యర్థులకు లక్ష సాయం

**- మొత్తం 135మంది అభ్యర్థుల ఎంపిక**

**- 113 మంది పురులు.. 22 మంది మహిళా అభ్యర్థులు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్26:** సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద రూ. 1 లక్ష ఇస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. అందులో భాగంగా సోమవారం నాడు హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో సివిల్స్ ప్రిలిమ్స్ క్వాలి÷ అయిన వారికి చెక్కులు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ మెయిన్స్ కు అర్హత సాధించిన తెలంగాణ అభ్యర్థులకు రూ. 1 లక్ష రూపాయల చెక్కుల్ని అందజేశారు. మొత్తం 135 మంది సివిల్స్ అభ్యర్థులకు సీఎం రేవంత్ చెక్కులు అందజేశారు. ఇందులో 113 మంది పురుష అభ్యర్థులు కాగా, 22 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా చూస్తే.. జనరల్ 21 అభ్యర్థులు, ఓబీసీలు 62 మంది, ఎస్సీలు 19, ఎస్టీలు 33 మంది అభ్యర్థులు సివిల్స్ మెయిన్స్ కు అర్హత సాధించారు. వారికి రాజీవ్ గాంధీ అభయహస్తం పథకం కింద కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఎంపీ రఘురాం రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, సింగరేణి సీఎండీ బలరాం, ఇతర అధికారులు హాజరయ్యారు. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 14 మంది అభ్యర్థులకు, వరంగల్ అర్బన్ నుంచి 12 మందికి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచి 11 మంది, నల్గొండ నుంచి 10 మంది, ఖమ్మంలో 9, కరీంనగర్ నుంచి 8 మంది సివిల్స్ ప్రిలిమ్స్ క్వాలి÷ అయ్యారు. కుమురం భీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాళపల్లి, జోగులాంబ గద్వాల, మెదక్, నారాయణపేట, వికారాబాద్, వనపర్తి జిల్లాల నుంచి ఒక్కొక్కరు సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. చాలా జిల్లాల్లో జనరల్ అభ్యర్థులు ఒక్కరు కూడా మెయిన్స్ కు క్వాలి÷ కాలేదు. సగం జిల్లాల్లో జనరల్ అభ్యర్థులు ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్ కు అర్హత సాధించలేకపోయారు.

# గ్రామాల్లో ఎన్నికల సందడి

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడంతో గ్రామాల్లో ఎన్నికల వేడి మొదలైంది.ఓటరు జాబితాకు షెడ్యూల్ విడుదల చేయడంతో దసరా నాటికి ఎన్నికలు రావచ్చనే అంచనాలతో ఆశావాహులు సందడి చేస్తున్నారు. బూత్‌ల వారీగా పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఇక రిజర్వేషన్ల హడావుడి అయితే కొనసాగుతూనే ఉంది. గత ఎన్నికల్లో అవలంభించిన రిజర్వేషన్లే ఈసారి కూడా అమలు జరుగుతాయని తెలుస్తోంది. బిసి కులగణన చేపట్టిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నా, దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మంత్రుల స్థాయిలోనే ఏదో ఒక స్టేట్‌మెంట్ ఇస్తున్నారు తప్ప స్పష్టత లేదు. ప్రస్తుతం ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయనే దానిపై ప్రజల్లో చర్చ కొనసాగుతోంది. ఎన్నికల సంఘం సెప్టెంబరు 6న గ్రామపంచాయతీల ఎన్నికలకు సంబంధించి ఓటరు ముసాయిదా జాబితాను జారీ చేయనుంది.దీనిపై 7వ తేదీ నుంచి 13 వరకు డీపీవోలు, ఎంపీడీవోలు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. 19వ తేది లోగా అభ్యంతరాలను పరిష్కరించి 21న వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. దీంతో పాటు ఎన్నికల కమిషన్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమావేశాలు కూడా నిర్వహిస్తోంది. ఈ నెల 29న రాష్ట్ర ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్లతో కాన్ఫరెన్స్ కూడా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల జాబితాపై సెప్టెంబరు 9,10 తేదీల్లో రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులతో జిల్లా మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఎన్నికల సంఘం 200 మంది ఓటర్లతో ఉండే విధంగా బూత్‌లను ఏర్పాటు చేయడం బూత్‌లో ఒక ప్రీ సైడింగ్



అధికారి,పోలింగ్ అధికారి 201 నుంచి 400 మంది ఓటర్లు ఉన్న బూత్‌లో ఒక ప్రీసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 600 మంది ఓటర్లు ఉండే పోలింగ్ బూత్‌లో ఒక ప్రీసైడింగ్ అధికారితోపాటు ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించే విధంగా ఎన్నికల సంఘం సిబ్బంది నియామాకాన్ని చేపట్టనుందని తెలుస్తోంది. ఎన్నికల నిర్వహణకు అధికారిక నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత సిబ్బంది నియామకం బూత్‌ల స్థాయిలో ఓటర్ల వివరాలను ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశం ఉంది.గత పంచాయతీ ఎన్నికలు 2019లో జరిగాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 12751 గ్రామ పంచాయతీలు ఉండగా 12,732 పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు నోటిఫై చేసింది. అలాగే ఈ పంచాయతీల్లో 1,13,354 వార్డులు ఉంటే వాటిలో 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల సంఘం నోటిఫై చేసింది. అప్పట్లో వీటిలో 24 సర్పంచ్ ఎన్నికకు, 492 వార్డు ఎన్నికలకు నామినేషన్లు దాఖలు కాలేదు. కాగా 2134 సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయ్యాయి. వార్డు సభ్యుల పదవులు 29,985 కూడా ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 10,571 సర్పంచ్ పదవులకు, 82,675 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈ లెక్కన 2024లో జరుగబోయే ఎన్నికల్లో ఎన్ని సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఏకగ్రీవం అవుతాయి, ఎన్నికలు జరుగుతాయో చూడాల్సి ఉంది.ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఎవరిని నిలబెట్టాలి, ఎవరిని ఏకగ్రీవం చేయాలనే అంశంపై మంతనాలు సాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వాల కారణంగా ఏకగ్రీవం చేసే పంచాయతీలే ఎక్కువ ఉంటాయని భావిస్తున్నారు. కొన్ని చోట్ల పోటీ అనివార్యమైతే ముక్కోణపు పోటీ తప్పదని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాగే 2018 మే 17 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య 1,37,17,469 ఉండగా, వీటిలో పురుష ఓటర్లు 68,50,309 ఉండగా, మహిళా ఓటర్ల సంఖ్య 68,66,300 మంది, ఇతరులు 860 మంది ఉన్నారు. గత ఎన్నికల్లో 96,029 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. 2024లో జరిగే ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యతో పాటు పోలింగ్ స్టేషన్లు కూడా గణనీయంగా పెరుగుయని భావిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 21న తుది ఓటర్ల జాబితా ప్రకటించడంతో ఎన్నికల నిర్వహణకు తొలి అడుగు పడుతుంది..

## మల్లికాంబ మనో వికాస కేంద్రంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎంపీ డా.కడియం కావ్య..

**తెలంగాణ వీణ/హనుమకొండ ప్రతినిధి: ఆగస్టు 26 :** హనుమకొండ, బాల సముద్రంలోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ మల్లికాంబ మనో వికాస కేంద్రంలోని చిన్నారులతో కలసి కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమభావం తో స్వీకరిస్తూ, అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని తెలిపారు. ద్వాపర యుగం లో జన్మించిన శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వం, జీవన విధానం నేటికలియుగం లోనూ మనకు గొప్ప



ప్రేరణనిస్తాయని తెలిపారు. శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనలకు మాత్రమే పరిమితం కాదనీ, అదొక విజ్ఞాన భాండాగారమని పేర్కొన్నారు. అనంతరం కృష్ణుని, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులకు ఎంపీ డా.కడియం కావ్య మెమెంటోలు అందజేశారు.ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ప్రో. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోకులాష్టమి వేడుకలు

### ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్26:** తెలుగు రాష్ట్రాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు. శ్రీ కృష్ణుడి ఆలయాల ముందు భక్తుల రద్దీ నెలకొంది. హైదరాబాద్‌లో ప్రముఖ ఇస్కాన్ టెంపుల్, హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్, శ్రీ రాధాకృష్ణ దేవాలయం తదితర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. చిన్ని కృష్ణయ్యకు ప్రీతిపాత్రమైన పాలు, నెయ్యి, వెన్న తదితర ఆహారపదార్థాలను నైవేద్యం సమర్పించడానికి క్యూ కట్టారు. తెలంగాణ, ఏపీలోని అన్ని జిల్లాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రముఖులు ఆలయాలబాట పట్టారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయిస్తున్నారు. జిల్లాల్లోనూ పలు ఆలయాల్లో గోకులాష్టమి వేడుకలు నిర్వహించారు.

## రాష్ట్రంలో డెంగీ మరణాలపై నిర్లక్ష్యం

### - ఆరోగ్య ఎమర్జెన్సీ ప్రకటించాలని కెటిఆర్ డిమాండ్

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్26:** రాష్ట్రంలో డెంగీ మరణాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతుంది. కానీ వార్తా పత్రికల్లో మాత్రం ఒక్కరోజులో ఐదు మంది డెంగీతో చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. డెంగీతో మరో ముగ్గురు చనిపోయినట్లు ఇవాళ కూడా వార్తా పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ డేటాను ఎవరు దాచిపెడుతున్నారు..? ఎందుకు దాచిపెడుతున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా మందులు లేవు.. చాలా హాస్పిటల్స్‌లో ఒక్కో బెడ్‌పై ముగ్గురు, నలుగురు ఉండి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితిని సీరియస్‌గా పరిగణించి, రాష్ట్రంలో హెల్త్ ఎమ్జర్గ÷న్సీ ప్రకటించాలని సీఎస్ శాంతికుమారికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## సెబి నిబంధనలు పాటించని పెటిఎం

### - వ్యవస్థాపకుడు విజయ్‌శేఖర్‌కు సెబీ నోటీసులు

**తెలంగాణ వీణ/ముంబై,ఆగస్ట్26:** పెటిఎం కంపెనీ వ్యవస్థాపకుడు విజయ్‌శేఖర్ శర్మకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కంపెనీ స్థాపనలో నిబంధనలు పాటించలేదని తెలిపింది. ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు భారీగా కుంగాయి. కంపెనీ వ్యవస్థాపకుడు విజయ్‌శేఖర్ శర్మకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు వార్తలు రావడమే ఇందుకు కారణం. దీంతో సోమవారం పేటీఎం షేర్లు ఓ దశలో బీఎస్ఈలో 8.88 శాతం క్షీణించి 505.25కు చేరడం గమనార్హం. తర్వాత కాస్త కోలుకున్నాయి. 2021 పేటీఎం ఐపీఓకు వచ్చిన సంగతి తెలిసిందే. పబ్లిక్ ఇష్యూకు సంబంధించి ప్రమోటర్ క్లాసిఫికేషన్ నిబంధనలు పాటించలేదంటూ ఆర్‌బీఐ ఇచ్చిన ఇన్‌పుట్స్ మేరకు సెబీ.. విజయ్‌శేఖర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ 'మనీకంట్రోల్' పేర్కొంది. అంతేకాదు మాజీ బోర్డు మెంబర్లకు కూడా ఈ నోటీసులు జారీ అయినట్లు తెలిసింది. ఈ ఏడాది పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. 2021లో పేటీఎం ఇష్యూ ధర రూ.2150 కాగా.. 9 శాతం డిస్కౌంట్‌తో రూ.1995 వద్ద షేర్లు లిస్టయ్యాయి. దీంతో ఆరంభంలోనే నిరాశ పరిచింది. మదుపర్లకు నష్టాలను మిగిలిచ్చింది. తర్వాత ఏనాడూ ఆ స్థాయికి చేరింది లేదు. పైగా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బీఐ చర్యల నేపథ్యంలో ఈ ఏడాది షేరు ధర రూ.310 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వేళ తాజా షాక్ తగలడం గమనార్హం. విజయ్ శేఖర్ శర్మ ప్రమోటరా, ఉద్యోగా అన్న దానిపై ప్రస్తుత వివాదం నెలకొంది. ఐపీఓ పేపర్లలో పేర్కొన్న దాని ప్రకారం.. విజయ్‌శేఖర్ శర్మను లార్జ్ షేర్ హోల్డర్ అని పేర్కొన్నారు. సెబీ నిబంధనల ప్రకారం.. ప్రమోటర్లు ఐపీఓ తర్వాత ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్లు అందుకోవడంపై నిషేధం. కానీ, 2021 నాటికి విజయ్ శేఖర్ శర్మకు 14.7 శాతం వాటా ఉండేది. ఐపీఓకు ముందు తన ఫ్యామిలీ ట్రస్టయిన యాక్సిస్ ట్రస్టీ సర్వీసెస్‌కు 30.97 మిలియన్ల షేర్లను బదలాయించడం ద్వారా తన వాటాను 9.1 శాతానికి తగ్గించుకున్నారు. తద్వారా ఎంఎ÷-లాయీ స్టాక్ ఆప్షన్ అందుకోవడానికి అర్హత సాధించారు. వాస్తవానికి పబ్లిక్ లిస్టెడ్ కంపెనీలో 10 శాతానికి మించి వాటా ఉంటే వీటిని అందుకోవడం కుదరదు. అయితే, 2023లో మళ్లీ విజయ్ శేఖర్ శర్మ 10.3 శాతం వాటాను పొందారు.ప్రమోటరా, ఉద్యోగా అన్న దానిపై సెబీ నిగ్గు తేల్చనుంది. విజయ్ శేఖర్ శర్మపై వచ్చిన వార్తల నేపథ్యంలో దీనిపై స్పష్టత ఇవ్వాలని ఎక్స్ఛేంజీలు సైతం వివరణ కోరినట్లు తెలుస్తోంది.



# తెలంగాణలో వాతావరణ మార్పులు

### - వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాల విజృంభణ
### - ఇప్పటికే ఆరుగురు మృత్యువాత

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్26:** తెలంగాణలో వాతావరణ మార్పులతో వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఆస్పత్రులకు రోగులు క్యూ కడుతున్నారు. వైరల్ ఫీవర్స్‌తో ఒకే రోజు ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గంగాదేవిపాడు గ్రామంలో ఈడుపుగంటి సామ్రాజ్యం (67) అనే మహిళకు వారం కింద జ్వరం రావడంతో ఆస్పత్రిలో చేరారు. అక్కడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. అటు, ఇదే మండలం బ్రహ్మళకుంటకు చెందిన బానోతు కృష్ణ (50)కు వారం కింద ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో కల్లూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. రెండు రోజుల కిందటే ఇంటికి వచ్చి పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. అలాగే, కామారెడ్డి – సదాశివనగర్ మండలంలోని భూంపల్లికి చెందిన మనస్విని (11)కి జ్వరం రాగా కుటుంబ సభ్యులు కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ తీసుకొస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయింది. అటు, ఇదే కామారెడ్డి – సదాశివనగర్‌లో నరేశ్ (29) అనే వ్యక్తి డెంగీతో మృతి చెందాడు. అలాగే, కరీంనగర్ – ధర్మారం మండలం నందిమేడారం గ్రామానికి చెందిన నేరెళ్ల ప్రశాంత్ (26) జ్వరంతో ప్రాణాలు కోల్పోయాడు. ఇతను స్థానికంగా చికిత్స తీసుకున్నా తగ్గకపోవడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు



చేయించుకున్నాడు. ఈ క్రమంలోనే తీవ్ర అస్వస్థతకు గురి కాగా కరీంనగర్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. మరోవైపు, మహబూబాబాద్ – కొత్తగూడ మండలం హనుమాన్ తండాలో రాజేందర్, సంధ్య దంపతులు హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ దంపతులు కుమార్తెకు 5 రోజుల కిందటే జ్వరం వచ్చి తగ్గింది. స్వగ్రామంలో పని ఉందని కూతురితో కలిసి వెళ్తుండగా.. దారిలో జ్వరం ఎక్కువై ఫిట్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఆమెను నర్సంపేటకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాలతో రోగులు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఇదే అదనుగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రతి జ్వరాన్ని డెంగీ అని చెప్పి చికిత్స కోసం భారీగా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. 'డెంగీ ఉదయం పూట కుట్టే ఏడిస్ దోమల ద్వారా వ్యాపించే ఓ సాధారణ జ్వరం. ఇది కార్పో వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. తీవ్ర జ్వరం, తలనొప్పి, కంటి లోపలి భాగం నొప్పి, వాంతులు, విరేచనాలు, కండరాలు, కీళ్లనొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కన్పిస్తాయి. ప్లేట్ లెట్స్ సంఖ్య తగ్గుతుంది. అవి 20 వేలకు తగ్గినా ఇబ్బంది ఉండదు. తిరిగి అవే వృద్ధి చెందుతాయి. ప్రస్తుత సీజన్‌లో జ్వరాలతో ఎక్కువ మంది ఆస్పత్రులకు వస్తున్నారు. మరికొందరు నిర్లక్ష్యంతో సొంత వైద్యం చేసుకుంటున్నారు. అలా కాకుండా లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యున్ని సంప్రదిస్తే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.' అని వైద్యాధికారులూ సూచించారు. మరోవైపు, రాష్ట్రంలో డెంగీ, విష జ్వరాల విజృంభణపై మాజీ మంత్రి, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. 'రాష్ట్రంలో డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఒక్కరోజులో 5 మంది డెంగీతో చనిపోయినట్లు వార్తాకథనాలు పేర్కొంటు న్నాయి. ఈ డేటాను ఎవరు ఎందుకు దాచిపెడు తున్నారని ట్విట్టర్ వేదికగా కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా మందులు లేవని.. చాలా ఆస్పత్రుల్లో ఒక్కో బెడ్‌పై ముగ్గురు, నలుగురు ఉండి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

---

# ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

### - గతంలో ఇచ్చిన హామీ మేరకు సాగాలి
### - సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్26:**ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను ఉచితంగా అమలు చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఉచితమని చెప్పి.. ఇప్పుడు ఫీజులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. అధికారులకు లక్ష్యాలు విధిస్తూ ప్రజలను వేధిస్తున్నారని విమర్శించారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలయ్యేలా చూసే బాధ్యత భారాస తీసుకుంటుందన్నారు. ఎన్నికలకు ముందు అన్ని ఫ్రీ అన్నారు.. ఇప్పుడేమో ప్రతిదానికి ఫీజులు వసూలు చేస్తున్నారంటూ హరీశ్‌రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఎల్ఆర్ఎస్(భూముల క్రమబద్ధీకరణ) పథకాన్ని పూర్తి ఉచితంగా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. ఒకవైపు రుణమాఫీ కాక, రైతు బంధు రాక రైతన్నలు ఆవేదన



చెందుతుంటే, మరోవైపు విషజ్వరాలతో సామాన్య ప్రజలు ఆసుపత్రుల పాలై, ఖర్చులు భరించలేక అల్లాడుతున్నారు. ఇలాంటి ప్రధానమైన సమస్యలను పరిష్కరించి ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన మీ ప్రభుత్వం, ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూలు చేయాలని కలెక్టర్ స్థాయి నుంచి పంచాయతీ సెక్రెటరీ వరకు ఉన్న యంత్రాంగం మీద తీవ్ర ఒత్తిడి చేస్తున్నది. పంచాయతీ సెక్రెటరీలు, బిల్ కలెక్టర్లు రోజుకు మూడు నాలుగు సార్లు ఫోన్లు చేస్తూ ప్రజలను వేధిస్తున్నారు. ఫీజులు చెల్లించకుంటే లేఅవుట్లు రద్దు చేస్తామంటూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారు. డిమాండ్ నోటీసులు ఇస్తూ టా÷-గ్గ÷ట్లు పెట్టి మరీ మొత్తం 15వేల కోట్లు వసూళ్లు చేయాలని ఆదేశాలివ్వడమంటే ప్రజల రక్తమాంసాలను పీల్చడమే. మీ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అన్న మీరు.. ఈ రోజు ప్రజలనెందుకు దోపిడీ చేస్తున్నారో సమాధానం చెప్పాలి. నాడు ఫ్రీఫ్రీఫ్రీ అని, నేడు ఫీజు ఫీజు ఫీజు అంటున్నారు. ప్రజలు దాచుకున్న సొమ్మును నిలువునా దోచుకునే కుట్ర చేస్తున్నారు. స్వయంగా మీతో సహా ప్రస్తుతం మీ కేబినెట్‌లో సహచరులుగా ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వంటి నేతల మాటలను మీకు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయించే బాధ్యత బీఆర్ఎస్ తీసుకుంటుందని స్పష్టం చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

---

# యూపిఐ తరహాలో యూఎల్ఐ సేవలు

### - డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జర్నీలో యూఎల్ఐ కీలక భూమిక - ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి

**తెలంగాణ వీణ/బెంగళూరు,ఆగస్ట్26:** యూపీఐ సేవల ద్వారా డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో కొత్తతరహా సేవలకు నాంది పలకనుంది. రుణాలు తీసుకోవడాన్ని సులభతరం చేయడం కోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ ను జాతీయస్థాయిలో త్వరలో లాంచ్ చేయనుంది. గతేడాదే 'ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్' పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ఆర్‌బీఐ.. అవి సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దేశవ్యాప్తంగా సేవలు అందించేందుకు సిద్ధమైంది. డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యూపీఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో.. రుణ వితరణలో యూఎల్ఐ కూడా అదే పాత్ర పోషించబోతోంది. దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జర్నీలో యూఎల్ఐ కీలక భూమిక నిర్వహించబోతోందని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన దీనిపై మాట్లాడారు. భూ రికార్డులు మొదలుకొని, ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యూఎల్ఐ పనిచేస్తుందని చెప్పారు. దీనివల్ల రుణ ఆమోద ప్రక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ ప్రక్రియ అవసరం ఉండదని శక్తికాంతదాస్ వివరించారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ, వ్యవసాయ రుణాల జారీ వేగవంతం కానుందని పేర్కొన్నారు. గతేడాది ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను లాంచ్ చేశారు. ఆర్‌బీఐకి చెందిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ ద్వారా దీన్ని చేపట్టారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు సెకన్లలో జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే భారతదేశంలో రిటైల్ డిజిటల్ చెల్లింపు వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు



చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే వచ్చినయూపిఐ చెల్లింపు వ్యవస్థ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో రుణ ఆమోదం వ్యవస్థ క్రమబద్ధీకరించబడుతుందని, తద్వారా చాలా తక్కువ సమయంలో ప్రజలకు రుణాలు ఇవ్వబడతాయన్నారు. తక్కువ మొత్తంలో రుణాలు తీసుకునే వారు దీని వల్ల ఎంతో ప్రయోజనం పొందుతారని గవర్నర్ అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ తర్వాత యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ ని త్వరలో దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. ఈ ప్లాట్‌ఫారమ్‌లో బహుళ డేటా ప్రొవైడర్లతో పాటు రుణ సంస్థలు వివిధ రాష్ట్రాల భూ రికార్డులను కూడా కలిగి ఉంటాయన్నారు. దీని ద్వారా మరింత డిజిటల్ సమాచారం అందుబాటులో ఉంటుందని శక్తికాంత దాస్ చెప్పారు. దీంతో చిన్న, గ్రామీణ ప్రాంతాల వ్యక్తులకు తక్కువ సమయంలో సులభంగా రుణాలు ఇవ్వవచ్చన్నారు. ఈ వ్యవస్థ ద్వారా భారీ డాక్యుమెంటేషన్ నుంచి బయటపడతారని చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయం, ఎంఎస్-ఎస్ఈ రంగానికి సంబంధించిన వ్యక్తులు రుణం తీసుకోవాలనుకునే వారికి మంచి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

# కొనసాగుతున్న హైడ్రా దూకుడు

**- రాయదుర్గంలో ఆక్రమణల కూల్చివేత**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్26:** నగరంలో హైడ్రా కూల్చివేతలు ఆక్రమణదారుల గుండెల్లో దడ పుట్టిస్తున్నాయి. వరసగా కూల్చివేతలు చేస్తూ అక్రమార్కుల గుండెల్లో హైడ్రా నిద్రపోతోంది. పేద, ధనిక, సినిమా స్టార్లు, రాజకీయ నేతలు ఇలా ఎవరినీ వదిలిపెట్టకుండా కబ్జాలకు అడ్డుకట్ట వేస్తోంది. ప్రభుత్వ స్థలాన్ని అంగులం ఆక్రమించిన తీవ్రంగా స్పందిస్తోంది. తాజాగా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. రాయదుర్గం సర్వే నంబర్ 3, 4, 5, 72లోని ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా కట్టిన భవనాలను కూల్చివేస్తున్నారు. అయితే తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చర్యలు చేపట్టారంటూ జీహెచ్ఎస్‌సీ టౌన్ ప్లానింగ్ అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. తమ ఇళ్లను కూల్చవద్దంటూ ఆందోళనకు దిగారు. అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అధికారుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి పోలీసులు భారీగా చేరుకున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో కూల్చివేతల పర్వం సాగుతోంది. తెలంగాణ ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చారు. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణెళి లక్ష్యంగా ఆ వ్యవస్థను ఏర్పాటు చేశారు. నగరంలో జనాభా పెరిగిపోతుండడంతో ఇష్టాను సారంగా చెరువులు, ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. సరైన పర్యవేక్షణ వ్యవస్థ లేకపోవడంతో ఇన్నాళ్లూ ఆక్రమణదారులు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా సాగింది. హైడ్రా రావడంతో నగర పరిధిలో చర్యలు చేపడుతోంది. ఇటీవల సినీనటుడు నాగార్జునకు చెందిన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌ను అధికారులు కూల్చివేశారు. కూల్చివేతలను అడ్డుకునేందుకు ఆయన హైకోర్టును సైతం ఆశ్రయించారు. అయితే ఈ లోపే అధికారులు దాన్ని నెలమట్టం చేశారు. మరోవైపు బీఆర్ఎస్ నేత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్సిటీపై కూడా ఆరోపణలు వచ్చాయి. అక్రమంగా భూములు కబ్జా చేసి నిర్మాణాలు చేశారంటూ ఆయనపై ఇప్పటికే పలు కేసులు నమోదు అయ్యాయి. మరోవైపు అధికార పార్టీ నేతలను సైతం హైడ్రా వదిలిపెట్టడం లేదు. ఇలా చిన్నా, పెద్ద తేడా లేకుండా హైడ్రా ఆక్రమణదారుల బెండు తీస్తోంది.

# హైడ్రాకు పెరుగుతున్న మద్దతు

**- బిఆర్ఎస్ విమర్శలపై మండిపడ్డ కోదండరెడ్డి**

**- రాష్ట్రవ్యాప్తంగా ఆక్రమణలు కూల్చేయాలన్న నేతలు**



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్26:** హైడ్రాకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. అటు పొలిటికల్‌గా.. ఇటు సామాన్యుల నుంచి మద్దతు పెద్ద ఎత్తున వస్తోంది. ముఖ్యంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేత హైడ్రాకు కావల్సినంత మద్దతును కూడగట్టింది. అన్ని వర్గాల ప్రజలు దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రాపై సొంత పార్టీలో ఇబ్బందులు వస్తాయని తొలుత సీఎం రేవంత్ రెడ్డి భావించారు. కానీ ఎమ్మెల్యేలంతా రేవంత్ నిర్ణయానికి మద్దతు పలుకుతున్నారు. తెలంగాణ సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసి చెరువులు, కుంటలు, నాలాలు రక్షిస్తోందని కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... దూరదృష్టితో హైడ్రాను ఏర్పాటు చేసిందన్నారు. రాజకీయాలకు అతీతంగా హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. ప్రొటెక్షన్ ఆఫ్ లేక్స్ కమిటీ కూడా గతంలో వేసిందే అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర విభజన కాకముంటే కాంగ్రెస్ సర్కార్ 2030 వరకు హెచ్ఎమ్‌డీఏ ద్వారా మాస్టర్ ప్లాన్ రూపొందించిందన్నారు.తాగునీటి అవసరాల కోసం కూడా మాస్టర్ ప్లాన్‌లో లేక్స్ ప్రొటెక్షన్ చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. 2014 నుంచి అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అక్రమ నిర్మాణాలకుమద్దతు చేసిందని ఆరోపించారు. హైడ్రా ఏర్పాటు చేసి ప్రజల మన్నన్నలు పొందుతున్న సీఎం రేవంత్‌పై ఎంఐఎం, బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సామాన్య ప్రజలు పూర్తిగా మద్దతు ఇస్తున్నారన్నారు. ప్రజలు కూడా ర్యాలీ చేస్తున్నారన్నారు. హుస్సేన్ సాగర్ కాపాడుకోవాలని విజయభాస్కర్ రెడ్డి కాలంలో బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు, నెక్లస్ రోడ్ ఏర్పాటైందన్నారు. తొమ్మిదన్నరేళ్ల కాలంలో చెరువులను ఎందుకు కాపాడలేదని హరీష్ రావును కోందండరెడ్డి ప్రశ్నించారు. కేవలం ప్రబుత్వంపై విమర్శలు చేయడమే బిఆర్ఎస్ లక్ష్యంగా ఉందన్నారు. ప్రకృతిని కాపాడడానికి చెరువులు కాపాడాలన్నారు. హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల కోసం కృష్ణ, గోదావరి నీటిని తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ సర్కారే రానున్న 30 ఏళ్ల వరకు తాగునీటి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని తెలిపారు. ధర్మం కోసం భగవత్ గీతను కూడా స్ఫూర్తిగా తీసుకున్నా అని సీఎం రేవంత్ నిన్న చెప్పారన్నారు. హెచ్ఎండీలో అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని కోదండరెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే హైడ్రా లాంటి వ్యవస్థను రాష్ట్రమంతటా విస్తారించాలని రేవంత్‌కి ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేస్తున్నారు. హైడ్రాపై అభినందనలు తెలుపుతూ రేవంత్‌కి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్‌లు లేఖ రాశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో హైడ్రా తరహా వ్యవస్థ కోసం సీఎం రేవంత్‌కి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లేఖ రాశారు. వేములవాడ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు ఎఫ్‌టీఎల్ పరిధిలో గెస్ట్ హౌజ్ కట్టాడని ఆది శ్రీనివాస్ లేఖలో పేర్కొన్నారు. హైడ్రాను తమ నియోజకవర్గంలో కూడా విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రిక్వెస్ట్ చేశారు. నకిరేకల్ నియోజకవర్గంలో కూడా ఆక్రమణకు గురైన భూములను కాపాడాలని వేముల వీరేశం లేఖ రాశారు. ఆలేరు నియోజకవర్గంలో ఆక్రమణకు గురైన భూములు, అక్రమ కట్టడాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సీఎంకి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లేఖ రాశారు. తమ నియోజకవర్గంలో హైడ్రా లాంటి వ్యవస్థను తీసుకు రావాలని మానుకొండూర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్యే కాలే యాదయ్య, తదితరులు రేవంత్‌కి లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జ్ఞాన సుందర్ గాంధీ భవన్‌లో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి హైట్ కొలవగలరేమో కానీ ఆయన ఆత్మవిశ్వాసాన్ని కొలవలేరని కొనియాడారు. పేదవాడిని కొట్టడం తప్ప, పెద్ద వాళ్ళకి వ్యతిరేకంగా ఏ ప్రభుత్వం పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎవరికీ భయపడకుండా ముందుకి పోతోందన్నారు. హైడ్రాకి ప్రజల మద్దతు ఉందన్నారు. తెలంగాణ అంతటా హైడ్రా లాంటి వ్యవస్థను విస్తరించాలని కోరారు. రేవంత్ ఆలోచనకి ప్రతిపక్షాల మైండ్ బ్లాంక్ అవుతోందన్నారు. గత ప్రభుత్వంలో అధికారులు బీఆర్ఎస్ నాయకులు చెప్పినట్టు విన్నారని.. అందుకే ఫేక్ పట్టాలు పొందగలిగారని జ్ఞాన సుందర్ పేర్కొన్నారు. అయితే నగరంలో హైడ్రా మాత్రం నాన్ స్టాప్‌గా కూల్చివేతలు నిర్వహిస్తోంది. శేర్లింగంపల్లి మండలం రాయదుర్గంలో ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. రాయదుర్గం సర్వేనెంబర్ 72లో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు వెలిశాయి. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. భారీగా పోలీసుల మోహరించారు. కూల్చివేతలను స్థానికులు అడ్డుకుంటున్నారు.

## హైడ్రా కూల్చివేతలు సమర్థనీయమే

**- పేదలకు ప్రత్యామ్నాయం చూపాలి**

**- మీడియాతో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్26:** తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాను స్వాగతిస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో నారాయణ మాట్లాడారు. హైదరాబాద్‌లో చెరువులు, నాలాలు కబ్జా చేయడం వల్ల వర్షపు నీరు ఎటు వెళ్లాలో అర్థం కావడం లేదు. అందుకే అరగంటపాటు వర్షం కురిస్తే నగరం ముంపునకు గురయ్యే పరిస్థితి వస్తోంది. హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చుతున్నారు. వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారు. ఆయన పులి మీద నుంచి దిగొద్దు.. దిగితే మింగేసే ప్రమాదం ఉంది. చెరువుల్లో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేస్తున్నాయి. ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులు కబ్జా చేసి కార్యాలయాలు నడుపుతున్నాయి. ఈ అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నారాయణ డిమాండ్ చేశారు.భాజపాయేతర రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందనినారాయణ అన్నారు. దేశంలో ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బ తీస్తున్నారని విమర్శించారు. అదానీకి సెబీ దాసోహమైందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జేపీసీ వేయాలని డిమాండ్ చేశారు.



## దమ్ముంటే పాతబస్తీ ఆక్రమణలు కూల్చేయండి

**- సిఎం రేవంత్‌కు మహేశ్వర రెడ్డి సవాల్**

**-ప్రజా సమస్యలు పక్కదారి పట్టించే చర్యని విమర్శలు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్26:** సీఎం రేవంత్ రెడ్డికి దూకుడు ఎక్కువ అని బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి అభిప్రాయ పడ్డారు. ఆ దూకుడుతనమే ఇబ్బందిగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. దాంతోపాటు పాతబస్తీలో చెరువులు కబ్జాకు గురయ్యాయని మహేశ్వరరెడ్డి గుర్తుచేశారు. ఆ కబ్జాలు తొలగించే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని నిలదీశారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ కాలేజీ నిర్మించారని గుర్తుచేశారు. ఆ కాలేజీని కూలుస్తారా అని అడిగారు. మజ్లిస్ పార్టీతో కాంగ్రెస్ సఖ్యంగా ఉంటోంది. ఈ క్రమంలో ఓవైసీ కాలేజీని కూలగొడతారా అని మహేశ్వర రెడ్డి ఛాలెంజ్ చేశారు. హైడ్రాకు అంత హైప్ తీసుకొచ్చేందుకు కారణం ఇతర అంశాలు పక్కదారి పట్టించేందుకేనని మహేశ్వర రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. కూల్చివేతల గురించి జనం చర్చించుకుంటుంటే.. ఇతర అంశాల గురించి మాట్లాడే అవకాశం ఉండదని వివరించారు. ప్రజా సమస్యలు పక్కదారి పట్టించేందుకే హైడ్రాను తెరపైకి తీసుకొచ్చారని మండిపడ్డారు. రుణమాఫీ కాక రైతులు ఇబ్బంది పడ్డారని మహేశ్వర రెడ్డి గుర్తుచేశారు. రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తలొక విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రుణమాఫీ అయ్యింది ఎంత..? ఇంకా ఎంతమందికి రుణం మాఫీ చేయాల్సి ఉందని మహేశ్వర రెడ్డి నిలదీశారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు. మంత్రులెమో రూ.17 వేల కోట్లు మాఫీ చేశామని అంటున్నారు. ఈ రెండు ప్రకటనల్లో ఏది నిజం..? ఎవరి మాటలను నమ్మాలని నిలదీశారు. మంత్రివర్గంలో ఓ ఫేక్ మంత్రి ఉన్నారని సంచలన ఆరోపణలు చేశారు.




## గౌతమ్ హైస్కూల్‌లో ఉట్టి కొట్టిన చిన్ని కృష్ణుడు....





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**యాదగిరిగుట్టలోని శ్రీ గౌతమ్ హైస్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.ఉట్టి కొడుతూ సందడి చేసినచిన్నారులు పాటలుపాడుతూకోలాటంఆడిన టీచర్స్.





విష జ్వరాలతో బాదపడుతున్న యాదాద్రి స్థానికులు. ఏ ఆసుపత్రి చూసినా జ్వరాల బారినపడ్డ వారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యాదగిరిగుట్ట పట్టణ వాసులు..

- తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:



యాదగిరిగుట్టలో ప్రతి ఇంట్ల తమ తమ చిన్నారులను ఆడపిల్లల్ని గోపికల్లాగా మగ పిల్లల్ని కృష్ణుడిలాగా అలంకరించుకొని తల్లి తండ్రులు మురిసిపోయారు ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు తో చిన్నారులు సందడి చేశారు..

- తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:

## శ్రీ కృష్ణుని వేషాధారణలో సందడి చేసిన చిన్నోడు




**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్ధిపేట్ జిల్లా మర్కుక్ మండల్ శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని పాములపర్తి లోని విద్యానగర్ కాలనీలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నోడు మాన్విక్ శ్రీకృష్ణుని వేషధారణతో సందడి చేశాడు. చేతిలో ఫ్లూటు బదులు పువ్వు పట్టుకొని సందడి చేయడం జరిగింది.

## కృష్ణాష్టమి వేడుకల్లో కార్పొరేట్ రాజ్యలక్ష్మి




**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** వినాయకనగర్ డివిజన్‌లోని నవ భారత్ కాలనీలో కృష్ణాష్టమి వేడుకలలో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ,నిర్వాహకులు, విష్ణుభట్ల రామచందర్ రావు, విజయ కుమార్, యల్లయ్య, శ్రీ సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

## మౌలాలి కృష్ణాష్టమి వేడుకల్లో కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** మౌలాలలో వివిధ ప్రాంతాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మౌలాలి డివిజన్ పరిధిలోని ఎం జె కాలనీలో ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి ర్యాలీ నిర్వహించారు. కృష్ణుని గోపిక వేషాలు చిన్నారులు, కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పాల్గొన్నారు



# ఉలువలతో శ్రీకృష్ణున్ని రూపొందించిన రామకోటి రామరాజు

**- ఈ సృష్టిలో భవంతునికి సేవకు మించిన భాగ్యం మరొకటిలేదు**

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** కృష్ణాష్టమి పురస్కరించుకొని వినూతనంగా నల్లనయ్య శ్రీకృష్ణునికి నల్లని ఉలువలను ఉపయోగించి అత్య అద్భుతంగా రూపొందించి సోమవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు




శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బొధించిన భగవత్ గీత ప్రతి ఒక్కరు చదవాలన్నారు. మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలు, హిందూ ధర్మాన్ని మర్చిపోవొద్దు అన్నారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి ఉపదేశించిన ప్రతి శ్లోకం సకల మానవాళికి ఉపయోగపడే జీవిత పాఠం అన్నారు.

# కాలనీ నిండా కోతులు.. అటుగా వెళ్ళకండి కోతులు కరుస్తాయి..






**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** బీసీ కాలనీలలో కోతుల బెడద...ఏటూ పోదామన్న వానర సైన్యం..ఇంటి నుంచి బయటకు వెళ్ళాలంటే ఎక్కడ కోతులు కరుస్తాయోన్న బయం... పట్టించుకోని పురపాలకులు..బీసీ కాలనీ వార్డ్ సభ్యులు.యాదగిరిగుట్ట పట్టణ పరిధి బీసీ కాలనీలలో ప్రతీ రోజు ఉదయం మొదలవుతుంది కోతుల గోళ. వీదుల్లో అడ్డంగా గుంపులుగా అరుస్తూ కోతులు తిరుగుతాయి.ఆదమరిచి ఇంటి తలుపులు తెరిచి పెడితే చాలు ఇల్లు కాస్తా గుళ్ళ అయిపోతుంది మరి ఇంట్లో ఉన్న వండిన అన్నం,కూర ఏది మిగలదు అని కాలనీవాసులు వారి భాద వ్యక్తం



చేశారు. బీసీ కాలని రూట్ వైపుగా వెళ్తున్న కాలనీవాసులు చిన్నారులను భయభ్రాంతులకు గురవుతున్నామని. ఆ దారి వెంట నడుచుకుంటూ వెళ్లే వారిపై కోతులు వారిని కరుస్తున్నాయని, ఇందుకు ఆసుపత్రుల బారిన పడుతున్నామని స్థానికులు వాబోతున్నారు. ఇప్పటికైనా పాలకులు,అధికారులు కోతుల భారీ నుంచి రక్షించమని కోరుతున్నారు.ఈ కొతులతో భాద చెప్పలేం ఇంటి ముందు ఉతికి ఆరేసిన బట్టలు ఎత్తుకు పోతున్నాయని కాలనీకి మహిళ చద్రలేఖ అన్నారు.బీసీ కాలనీ నిండా కోతులు. మార్కెట్ వెల్లి వస్తున్న అంతే నన్ను కోతులు కరిచాయి.. ఇప్పటికైనా మేము పడుతున్న బాధలు పట్టించుకోవాలని కోరుతున్న బీసీ కాలనీ మహిళ వీరమ్మ..

## గోపిక వేషధారణతో సందడి చేసిన చిన్నారి

**- చేతిలో వెన్న బదులు బిస్కెట్ తింటూ ఫోజ్...**

**తెలంగాణ వీణ/నాచారం:** శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని నాచా రంలోని రాఘవేంద్ర నగర్ కాలనీలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారి అన్విక శ్రీ...గోపిక వేషధారణ తో సందడి చేశారు. చేతిలో వెన్న బదులు డార్క్ ఫాంటసీ చాక్లెట్ తింటూ ఫోజులిచ్చారు.. గోపిక రూపంలో తలకు కిరీటం నడుముకు వడ్డానం చున్ని వేసుకొని స్టెప్పులు వేశారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఐఏఎస్ అధికారి రఘునందన్ రావు



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** శ్రీ స్వామి వారిని ఐఏఎస్. సెక్రటరీ, అగ్రికల్చర్ అధికారి ఎమ్. రఘునందన్ రావు వారు కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శన దర్శనానంతరము వేదపండితులచే వేదాశీర్వచనము చేశారు. ఆలయ ఈఓ భాస్కర రావు ఐఏఎస్ అధికారి రఘునందన్ రావు కి శ్రీ స్వామి వారి ఫొటో మరియు ప్రసాదము ఆందజేసియున్నారు.

## ఓయూలో యాదవ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**- ఆర్ట్స్ కళాశాల ముందు ఉట్టి కొట్టి వేడుకలు పాల్గొన్న విద్యార్థులు**




**తెలంగాణ వీణ/ఓయూ:** యాదవ సంఘాలు ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ముందు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి నాయకుడు శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వికాస్ యాదవ్, మహేష్ యాదవ్, మధు, క్రాంతి కుమార్, అఖిల్ యాదవ్, లెనిన్ యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు. యాదవులు డాన్సులు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు యువత చిన్నారులు, చుట్టుపక్కల కాలనీ వారు హాజరై ఉట్టి కార్యక్రమాన్ని తిలకించారు.

## చిన్నగౌరయిపల్లి గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా:ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** చిన్న గౌరాయపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరయిపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్య కి వినతిపత్రం అందజేశారు.చిన్న గౌరాయపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామా ప్రజలు తదితరులు,పాల్గొన్నారు.



69 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# వినేష్ ఫొగట్‌కు బంగారు పతకం



పారిస్ ఒలింపిక్స్ 2024లో అనర్హత వేటుకు గురైన భారత మహిళా రెజ్లర్ వినేష్ ఫొగట్‌కు ఎట్టకేలకు భారీ ఊరట లభించింది. ఆమెకు బంగారు పతకం లభించింది. ఆమె పుట్టినరోజును పురస్కరించుకుని హర్యానాలోని సర్వ్ ఖాప్ పంచాయత్ గోల్డ్ మెడల్‌ను ప్రదానం చేసింది. ఇటీవలే ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 50 కేజీల రెజ్లింగ్ విభాగంలో వినేష్ ఫొగట్ ఫైనల్స్ వరకు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. తుదిపోరులో అమెరికాకు చెందిన రెజ్లర్ సారా హిండెబ్రాండ్‌ను ఢీ కొట్టాల్సి ఉండగా.. బౌట్ ఆరంభానికి కొన్ని గంటల ముందు డిస్ క్వాలిఫై అయ్యారు. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఫొగట్ అనర్హత వేటుకు గురయ్యారు. ఫలితంగా ఒక్క పతకం కూడా దక్కించుకోలేకపోయారు. నిజానికి ఫైనల్స్‌లో ఓడిపోయినా కూడా రజత పతకం ఖాయం అయ్యేదే. శరీర అదిక బరువు కారణంగా ఒలింపిక్స్ గేమ్స్ నుంచే వైదొలగాల్సిన దుస్థితిని ఎదుర్కొన్నారామె. ఇప్పుడు ఖాళీ చేతులతో స్వదేశానికి రావాల్సి వచ్చింది. తనపై పడిన అనర్హత వేటుపై వినేష్ ఫొగట్ న్యాయపోరాటం చేశారు. ఆమె తరఫున భారత ఒలింపిక్స్ అసోసియేషన్ అడ్‌హక్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్‌ను ఆశ్రయించింది. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్, అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ విధి విధానాలు, నిబంధనలను పరిశీలించిన కోర్టు అనర్హత నిర్ణయాన్ని సమర్థించింది. దీనితో కోర్టులో కూడా ఆమెకు ఊరట లభించలేదు. ఈ పరిస్థితుల్లో భారత్‌కు తిరిగి వచ్చిన వినేష్ ఫొగట్‌కు హర్యానా ఖాప్ పంచాయత్ బంగారు పతకంతో గౌరవించింది. 30వ పుట్టినరోజు నాడు ఆమెకు ఈ మెడల్‌ను అందజేసింది. ఖాప్ పంచాయత్ తన సొంత నిధులతో దీన్ని తయారు చేయించింది. ఈ పతకంపై ఒలింపిక్స్ సింబల్, 2024 అనే అక్షరాలను ముద్రించింది. దీనిపై వినేష్ ఫొగట్ స్పందించారు. తన సొంత ఊరిలో, సొంత మనుషుల మధ్య పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఆనందాన్ని ఇస్తోందని అన్నారు. అంతకుమించి హర్యానా ఖాప్ పంచాయత్ తనకు బంగారు పతకాన్ని బహూకరించడం చిరస్మరణీయంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు.


# హిస్టరీ క్రియేట్ చేసిన బంగ్లాదేశ్



## - పాకిస్థాన్ జట్టును ఓడించి బంగ్లా

సొంతగడ్డపై పాకిస్థాన్ క్రికెట్ జట్టును ఓడించి బంగ్లాదేశ్ హిస్టరీ క్రియేట్ చేసింది. టెస్టుల్లో ఫస్ట్ టైం పాకిస్థాన్ జట్టుపై విజయాన్ని నమోదు చేసింది. అంతేకాదు పాకిస్థాన్ జట్టును తమ సొంత దేశంలో 10 వికెట్ల తేడాతో ఓడించిన టీమ్‌గా బంగ్లాదేశ్ రికార్డుకెక్కింది. పాకిస్థాన్ జట్టులతో ఇప్పటివరకు బంగ్లాదేశ్ 14 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా 12 మ్యాచ్‌ల్లో ఓడింది. ఇందులో 6 ఇన్నింగ్స్ తేడాతో పరాజయం పాలైంది. ఒక మ్యాచ్ డ్రా అయింది. తాజాగా రావల్పిండిలో పాకిస్థాన్‌పై దక్కిన విజయం టెస్టుల్లో బంగ్లాదేశ్‌కు ఇది అతిపెద్ద గెలుపు. 2022లో మౌంట్ మౌంగనుయ్‌లో న్యూజిలాండ్‌పై 8 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ విజయం సాధించింది. ఓవరాల్‌గా ఛేజింగ్‌లో ఆరో విజయం. టెస్టుల్లో బంగ్లాదేశ్ ఛేదించిన అతిస్వల్ప లక్ష్యం (30 పరుగులు) కూడా ఇదే. మొదటి ఇన్నింగ్స్‌లో చేసిన 565 పరుగులు.. టెస్టుల్లో బంగ్లాదేశ్‌కు మూడో అతిపెద్ద స్కోరు. ఇక విన్నింగ్ టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌కు హయ్యెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్ స్కోరు కావడం విశేషం. ప్రత్యర్థి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాక బంగ్లాదేశ్ టెస్టులో విజయం సాధించడం ఇదే తొలిసారి. ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాక ఓడిపోవడం పాకిస్థాన్‌కు ఇది నాలుగోసారి కావడం గమనార్హం. పాకిస్థాన్ చివరిసారిగా 2016లో ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్‌తో జరిగిన టెస్టులో ఓటవి చవిచూసింది. ఆ మ్యాచ్‌లో 443/9 స్కోరు వద్ద పాకిస్థాన్ తన తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. బంగ్లాదేశ్ ఇప్పటి వరకు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, పాకిస్థాన్, జింబాబ్వే, ఐర్లాండ్, వెస్టిండీస్, శ్రీలంక, అఫ్గానిస్తాన్ జట్లపై విజయాలు నమోదు చేసింది. అత్యధికంగా జింబాబ్వేను 8 సార్లు ఓడించింది. వెస్టిండీస్‌పై 4 పర్యాయాలు, న్యూజిలాండ్‌పై రెండుసార్లు గెలిచింది. మిగతా టీములపై ఒక్కోసారి విజయం సాధించింది. సౌతాఫ్రికా, ఇండియాపై మాత్రం బంగ్లాదేశ్ ఇంకా విజయాలు సాధించలేదు. బంగ్లాదేశ్ ఇదే జోరు కొనసాగిస్తే ఈ టీముల మీద కూడా గెలుస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# రోహిత్‌పై వీడని సస్పెన్స్..



ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలం కోసం ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. డిసెంబర్ చివర్లో ఆటగాళ్ళ వేలం జరగనుండగా%ా% వచ్చే వారంలో బీసీసీఐ రిటెన్షన్ కు సంబంధించి నిబంధనలు ఖరారు చేసే అవకాశముంది. అయితే ఇప్పటికే పలు ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాపై తర్జనభర్జన పడుతున్నాయి. దీనిలో భాగంగా ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకునే ప్లేయర్స్ పైనే అందరి దృష్టి ఉంది. తమ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను ముంబై రిటైన్ చేసుకుంటుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. హార్థిక్ పాండ్యాకు పగ్గాలు అప్పగించిన తర్వాత హిట్ మ్యాన్ ముంబై జట్టులో అంత సౌకర్యంగా లేదని వార్తలు వస్తున్నాయి. రోహిత్ ను రిటైన్ చేసుకోవడంపై ముంబై కూడా ఇంకా నిర్ణయానికి రాలేదని సమాచారం. కాగా ముంబై రిటైన్ చేసుకునే ఆటగాళ్ళ జాబితాను చూస్తే కెప్టెన్ హార్థిక్ పాండ్యాను కొనసాగించడం ఖాయమని చెప్పొచ్చు. గత సీజన్ లో జట్టును సమర్థవంతంగా నడిపించలేకపోయినప్పటికీ పాండ్యాపై ముంబైకి నమ్మకం తగ్గలేదని తెలుస్తోంది. అలాగే స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ ను కూడా రిటైన్ చేసుకునే అవకాశముంది. సూర్యకుమార్ కు జట్టు పగ్గాలు అప్పగిస్తారన్న వార్తలు వస్తుండగా.. కోల్ కతా ఫ్రాంచైజీ ట్రేడింగ్ కోసం అతన్ని సంప్రదించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ముంబై అతన్ని వదులుకునే అవకాశాలు లేనట్టే. ఇక హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మను కూడా ముంబై రిటైన్ చేసుకోవడం ఖాయం. తిలక్ వర్మ గత సీజన్ లో 400కు పైగా పరుగులు చేసి ముంబై విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. ఇక స్టార్ పేసర్ జస్ప్రీత్ బూమ్రాను కూడా ముంబై వదులుకునే అవకాశాలు కనిపించడం లేదు.

# వరుస విజయాలతో ఫైనల్ రేసులోకి ఇంగ్లాండ్



వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేస్ రసవత్తరంగా సాగితోంది. వరుస విజయాలతో భారత్ దాదాపుగా ఫైనల్ బెర్తు ఖాయం చేసుకోగా మరో ప్లేస్ కోసం హెూరాహెూరీ పోటీ నెలకొంది. తాజాగా వరుస విజయాలతో ఇంగ్లాండ్ ఫైనల్ రేసులోకి తిరిగొచ్చింది. నెల రోజుల క్రితం ఏడో స్థానంలో నిలిచిన ఇంగ్లిష్ జట్టు ఇపుడు టాప్-4లోకి దూసుకొచ్చింది. స్వదేశంలో ఇటీవల వెస్టిండీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన ఇంగ్లండ్.. శ్రీలంకపై తొలి టెస్టులో అయిదు వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో ఆసీస్ , కివీస్ జట్లకు టెన్షన్ మొదలయింది.న్యూజిలాండ్.. భారత్‌తో మూడు, శ్రీలంకతో రెండు టెస్టులు ఆడనుంది. శ్రీలంక సిరీస్‌ను కైవసం చేసుకుని, టీమిండియాను ప్రతిఘటిస్తే కివీస్ తన పర్సంటేజ్‌ను మెరుగుపర్చుకుంటుంది. ఇక భారత్‌తో అయిదు టెస్టుల సిరీస్‌లో ఆసీస్ చిత్తుగా ఓడితే రెండో స్థానాన్ని కోల్పోవాల్సి వస్తుంది. మరోవైపు ఇంగ్లండ్.. శ్రీలంకతో సిరీస్ ముగిసిన అనంతరం పాకిస్థాన్‌తో మూడు టెస్టులు ఆడాల్సి ఉంది. లంక, పాక్‌లపై ఓటమెరుగకుండా సత్తాచాటితే ఇంగ్లండ్ రెండో స్థానానికి చేరే అవకాశం ఉంది. 2023 నుంచి 2025 వరకు జరుగనున్న టెస్టు మ్యాచ్‌ల విజయాల శాతం ప్రకారం డబ్ల్యూటీసీ ఫైనల్‌కు రెండు జట్లు అర్హత సాధిస్తాయి.

# చెత్తగా ఓడినా డ్రెస్సింగ్ రూమ్‌లో నవ్వుకుంటున్నారు..

## - పాక్ క్రికెటర్లపై మాజీలు ఫైర్!



బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో పాకిస్తాన్ ఓడిపోయిన విషయం తెలిసిందే. అతి విశ్వాసంతో తొలి ఇన్నింగ్స్‌ను 448/6 వద్ద డిక్లేర్ చేసిన పాక్.. అందుకు భారీ మూల్యమే చెల్లించుకుంది. పాక్ ఓటమిపై ఆ దేశ మాజీ క్రికెటర్లు మండిపడుతున్నారు. మాజీ క్రికెటర్ కమ్రన్ అక్మల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ ఆటగాళ్ల కంటే క్లబ్ క్రికెటర్లే మెరుగ్గా ఆడతారని ఎద్దేవా చేశారు. చెత్తగా ఓడి కూడా డ్రెస్సింగ్ రూమ్‌లో నవ్వుతూ ఎలా ఉండగలిగారో తనకు అర్థం కావడం లేదన్నారు. పాక్ క్రికెట్ పూర్తిగా అపహాస్యమైందని అక్మల్ పేర్కొన్నారు. కమ్రన్ అక్మల్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ%ా% 'మహ్మద్ రిజ్వాన్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా హాఫ్ సెంచరీ చేశాడు. రిజ్వాన్ పరుగులు చేయకుంటే.. పాక్ ఇన్నింగ్స్ తేడాతో ఓటమిని మూటగట్టుకునేది. గత ఐదేళ్లుగా పాక్ టీమ్ ఏమీ నేర్చుకోలేదు. పసికూన జింబాబ్వేపై కూడా ఓడిపోయారు. గత ఆసియా కప్, వన్డే ప్రపంచకప్‌లో కూడా చెత్తగా ఆడారు. 2024 టీ20 ప్రపంచకప్‌లోనూ అదే పరిస్థితి. పాకిస్తాన్ క్రికెట్ పూర్తిగా అపహాస్యమైంది' అని మండిపడ్డారు.'బంగ్లాదేశ్‌లో అల్లర్లు జరుగుతున్నాయి. ఆ జట్టు ఆటగాళ్లు చాలా కఠిన పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కూడా బంగ్లా బ్యాటర్లు చూపిన తెగువ అద్భుతం. మంచి టెస్టు విజయం ఖాతాలో వేసుకున్నారు. పాక్ క్రికెట్ పతనాన్ని బాహ్య ప్రపంచానికి చెప్పారు. మా బ్యాటర్లు క్లబ్ క్రికెట్‌లో ఆడినట్లు ఆడారు. కాదు కాదు.. క్లబ్ క్రికెటర్లే మెరుగ్గా ఆడతారు. గెలుద్దామనే ఆలోచన మా జట్టులో లేకుండా పోయింది. చెత్తగా ఓడినా డ్రెస్సింగ్ రూమ్‌లో నవ్వుతూ ఎలా ఉన్నారో అర్థం కావడం లేదు. మమ్మల్ని ఎవరూ అడగరని వారికీ తెలుసు. విజయం సాధించిన బంగ్లాకు నా అభినందనలు' అని అక్మల్ చెప్పారు.

# ద్రవిడ్ రికార్డు బద్దలు కొట్టిన జో రూట్!



ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ అరుదైన రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. టెస్టు క్రికెట్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు బాదిన మూడో ఆటగాడిగా రూట్ రికార్డుల్లో నిలిచాడు. శ్రీలంకతో మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన మొదటి టెస్టు రెండో ఇన్నింగ్స్ రూట్ హాఫ్ సెంచరీ (62 నాటౌట్‌బీ 128 బంతుల్లో, 2 ఫోర్లు) చేసి.. ఈ రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ రికార్డును బ్రేక్ చేశాడు.టెస్టు క్రికెట్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన జాబితాలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ (68) అగ్రస్థానంలో ఉన్నాడు. వెస్టిండీస్ మాజీ క్రికెటర్ శివనారాయణ్ చంద్రపాల్ (66) రెండో స్థానం లో ఉండగా.. రూట్ (64) మూడో స్థానంలో ఉన్నాడు. అలెన్ బోర్డర్ (63), రాహుల్ ద్రవిడ్ (63), రికీ పాంటింగ్ (62) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. మాంచెస్టర్‌లో టెస్ట్ ఫార్మాట్‌లో అత్యధిక అర్ధ శతకాలు (8) చేసిన ప్లేయర్‌గా కూడా రూట్ మరో రికార్డు నెలకొల్పాడు. నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యధిక 50ం స్కోరు చేసిన ఇంగ్లండ్ ఆటగాళ్ల జాబితాలో రూట్ (10) నాలుగో స్థానంలో నిలిచాడు.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో గేమ్‌ఛేంజర్




టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ దాదాపు పూర్తి అయినట్టు తెలుస్తోండగా.. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ఈ చిత్రం విడుదలకు సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట హల్ చల్ చేస్తూనే ఉంది. గేమ్ ఛేంజర్ రిలీజ్ డేట్‌పై ఎప్పుడు క్లారిటీ వస్తుందా అని డైలామాలో ఉండిపోయిన అభిమానుల కోసం ఆసక్తిక వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. రాంచరణ్ పీఆర్ టీం ప్రకారం గేమ్ ఛేంజర్ ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటివరకు వచ్చిన వార్తలను కొట్టి పారేస్తూ.. తాజాగా ఇచ్చిన సమాచారంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. విడుదల తేదీపై ఇక అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని తెలియడంతో ఆనందంలో ఎగిరిగంతే స్తున్నారు అభిమానులు. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీలో రాంచరణ్ కథానుగుణంగా తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నట్టు తెలుస్తోండగా.. తండ్రి పాత్రకు జోడీగా అంజలి కనిపించనుందట. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తున్నాడు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు.

# చిత్రీకరణ దశలో ముఫాసా': ది లయన్ కింగ్'

**- తెలుగు ట్రైలర్‌లో ముసాఫాకు మహేశ్ డబ్బింగ్**



ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కిస్తున్న 'ముఫాసా': ది లయన్ కింగ్' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులు నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో కీలకమైన ముఫాసా పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పారు. అప్పుడ ప్పుడు ఈ చల్లని గాలి.. నా ఇంటి నుంచి వచ్చే జ్ఞాపకాలను గుర్తుచేస్తున్నట్టు అనిపి స్తుంది. అంతలోనే అవి మాయమవుతున్నాయని అంటూ మహేశ్ చెప్పే డైలాగ్‌లు ఆకట్టుకునేలా ఉన్నాయి. అద్భుతమైన విజువల్స్‌తో మహేశ్ డైలాగ్స్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈ మేరకు మహేశ్ ట్వీట్ చేశారు. 'ముఫాసా'కు వాయిస్ ఓవర్ ఇవ్వడంపై మహేశ్ ఆనందం వ్యక్తంచేశారు. మనకు తెలిసిన, ఇష్టపడే పాత్రకు కొత్త అంకం. తెలుగులో 'ముఫాసా'కు వాయిస్‌ని అందించిన ందుకు చాలా సంతోసంగా ఉంది. ఈ క్లాసిక్‌కి నేను విపరీతమైన అభిమానిని కావడ ంతో ఇది నాకెంతో ప్రత్యేకంగా ఉంది' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. భారీ బ్జడెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు షారుక్‌ఖాన్ , ముఫాసా చిన్నప్పటి పాత్రకు ఆయన తనయుడు అబ్రం వాయిస్ ఓవర్ అందించారు. ముఫాసాకు అద్భుతమైన వారసత్వం ఉంది. అడవికి అతడే రారాజుగా ఉంటాడు. ఒక తండ్రిగా ఆ పాత్ర నా మనసుకు చేరువైంది. బాల్యం నుంచి రాజుగా ఎదగడం వరకూ ముఫాసా జీవితం ఎలా సాగిందనే విషయాన్నిఈ సినిమా చెబుతుంది. 2019లో వచ్చిన 'ది లయన్ కింగ్' తర్వాత మరోసారి ఈ పాత్ర కోసం వర్క్ చేయడం ప్రత్యేకంగా ఉంది. మరీ ముఖ్యంగా నా పిల్లలతో కలిసి వర్క్ చేయడం ఆనందంగా అనిపిస్తుందని షారుక్ తెలిపారు. ఇందులోని సింబా పాత్రకు షారుక్ పెద్ద తనయుడు ఆర్యన్ ఖాన్ వాయిస్ ఇచ్చారు.

# నాకిప్పుడు 59.. మళ్లీ పెళ్లి అంటే కష్టమే

**- ఓ ఇంటర్వ్యూలో నటుడు అమిర్ ఖాన్**

ఇప్పటికైతే మరో పెళ్లి చేసుకునే ఆలోచన లేదని బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ అన్నారు. తనపై అనేక బాధ్యతలు ఉన్నాయని, అందువల్ల ఇది సాధ్యం కాదేమో అంటూ సెలవిచ్చారు. తన వ్యక్తిగత జీవితంపై ఇలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైవాహిక బంధంపై మాట్లాడారు. నటి రియా చక్రవర్తి నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో ఆయన పాల్గొన్నారు. ఇందులో రియా అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర విషయాలు తెలిపారు. బంధం ఏదైనా సరే.. సక్సెస్ లేదా ఫెయిల్యూర్ అనేది ఇద్దరు వ్యక్తులపై ఆధారపడి ఉంటుంది. వివాహ వ్యవస్థ ఇప్పుడు ఎంతో మారింది. వివాహ బంధం సక్సెస్ కావాలంటే ఏం చేయాలని రియా చక్రవర్తి ప్రశ్నించగా.. వైవాహిక బంధానికి సంబంధించి నేను రెండుసార్లు ఫెయిల్ అయ్యాను. కాబట్టి పెళ్లి విషయంలో నా సూచనలు తీసుకోకపోవడం మంచిది. నాకు ఒంటరిగా జీవించడం ఇష్టం ఉండదు. నాకంటూ ఒక భాగస్వామి ఉండాలని కోరుకుంటా. ఒకరితో కలిసి ఉండటం.. ఇష్టాయిష్టాలు, కష్ట సుఖాలు వారితో పంచుకోవడం నాకు ఇష్టం. నా మాజీ సతీమణులు రీనా, కిరణ్‌తో నాకెంతో మంచి అనుబంధం ఉంది. నా దృష్టిలో మేమంతా ఒకే కుటుంబం. జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేం. కాబట్టి వైవాహిక బంధం సక్సెస్ అవుతుందా లేదా అనేది మనం ఎలా చెప్పగలం అని సమాధానమిచ్చారు. అనంతరం, మరో వివాహం చేసుకునే ఆలోచన ఉందా? అని అడగ్గా.. నా వయసు 59 ఏళ్లు. ఇప్పుడు నాకు మళ్లీ పెళ్లి అంటే చాలా కష్టంగా ఉంది. ప్రస్తుతం నాకు ఎన్నో బాధ్యతలు ఉన్నాయి. నా కుటుంబం, పిల్లలు, స్నేహితులతో రీ కనెక్ట్ అయ్యా. నాకెంతో ఇష్టమైన వారితో సంతోషంగా సమయాన్ని ఆస్వాది స్తున్నా. నన్ను నేను మరింత ఉన్నతంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తు న్నానని ఆమిర్‌ఖాన్ అన్నారు. 1986లో రీనాదత్తాను ప్రేమించి పెళ్లాడారు ఆమిర్ ఖాన్. 2002లో విడాకులు తీసుకున్నారు. అనంతరం ఆయన కిరణ్ రావును వివాహం చేసుకున్నారు. 'లగాన్'కు పని చేస్తున్న సమయంలో వీరి మధ్య స్నేహం కుదిరింది. పెద్దల అంగీకారంతో 2005లో వీరి వివాహం జరిగింది. 16 ఏళ్ల వైవాహిక బంధానికి 2021లో వీరిద్దరూ స్వస్తి పలికారు.






# నటుడు సిద్ధిఖీ తనపై అత్యాచారం

**- రేవతి సంపత్ ఆరోపణలతో సెక్రెటరీ పదవికి రాజీనామా**

మలయాళ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ కు జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్న సీనియర్ నటుడు సిద్ధిఖీ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తనను రేప్ చేశాడంటూ మలయాళ నటి రేవతి సంపత్ సిద్ధిఖీపై ఆరోపణలు చేసింది. అయితే ఈ ఆరోపణలు మాలీవుడ్ ఇండస్ట్రీలో పెద్ద దుమారాన్ని రేపుతు న్నాయి. దీంతో మలయాళ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ పదవికి రాజీనామా చేసి ఆదివారం తన రాజీనామా లేఖను ప్రెసిడెంట్ మోహన్ లాల్‌కు అందజేశాడు. తనపై వచ్చిన ఆరోపణల కారణంగానే తాను ఈ పదవి నుంచి వైదొలుగుతున్నానని, ఈ పరిస్థితిలో పదవిలో కొనసాగడం సరికాదని ఆయన ధృవీకరించారు. తనపై వచ్చిన ఆరోపణలపై న్యాయ సలహా తీసుకున్న తర్వాత స్పందిస్తానని సిద్ధిక్ తెలిపారు. అయితే రేవతి సంపత్ చేసిన వ్యాఖ్యలపై నటుడు సిద్ధిఖీ కేరళ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రేవతి సంపత్ తనపై తప్పుడు ఆరోపణలను చేస్తుందని కావాలని తన పరువు, మర్యాదలకు భంగం కలిగిస్తుందని.. ఆమె కుట్రలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేరళ డీజీపీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఒక సినిమా గురించి సిద్ధిఖీ వద్దకు వెళ్లినప్పుడు నాపై అత్యచారం చేశాడు. తనతో పాటు తన స్నేహితులను కూడా లైంగికంగా సిద్ధిఖీ వేధించాడు అంటూ రేవతి ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.







Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written